నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023 | MEDAK | పేజీలు PAGES : 12



అలయ్ బలయ్ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటున్న మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

మధ్యపేజీల్లో..

- బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి
- ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు
- కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంట్
- మెదక్‌లో 13 ఏండ్లుగా కనిపించని మైనంపల్లి
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి తండాల్లో ఘనంగా స్వాగతం పలికిన గిరిజనులు

8

## మీ ఆడబిడ్డగా అడుగుతున్న..
# ఆలోచించి ఓటేయండి



ప్రచారంలో భాగంగా మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మీ ఆడబిడ్డగా అడుతున్న.. అభివృద్ధి కావాలా, అరాచకాలు కావాలా..** ఆలోచించి ఓటేయాలి. పదేండ్ల నుంచి ప్రశాంతంగా ఉన్న మెదక్ నియోజకవర్గంలోకి ఎవరు వస్తే గొడవలు అవుతున్నాయో ప్రజలు గమనించాలని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హవేళీఘనపూర్ మండలంలోని గంగాపూర్, శమ్నాపూర్, కొత్తచెరువు తండా, ఔరంగాబాద్ తండా, స్కూల్ తండా, లింగసాన్‌పల్లి తండా, బ్యాతోల్, పాతూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

– మెదక్ అర్బన్/మెదక్ రూరల్, అక్టోబర్ 27

- కాంగ్రెస్ అంటేనే నాటకం.. నయవంచనకు కేరాఫ్
- కాంగ్రెసోళ్ల మాటలింటే మోసపోతం..గోస పడ్తం..
- చెవులతో విన్నది నమ్మకండి..కండ్లతో చూసి ఓటేయండి
- కాంగ్రెస్‌వి ఝూఠాకోర్ మాటలు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- అందోల్ పోతులబొగుడలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్
- గులాబీమయమైన అల్లాదుర్గం, వట్‌పల్లి రోడ్లు
- కడుపుబ్బా నవ్వించిన జబర్దస్త్ ఫేమ్ నటులు

విశ్వసనీయతకు మారు పేరు

# కేసీఆర్ అంటేనే నమ్మకం

**కాంగ్రెస్ అంటేనే నాటకం, నయవంచనకు కేరాఫ్ అడ్రస్ అని..** కేసీఆర్, బీఆర్ఎస్ అంటే విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే ఝూఠా కోర్ మాటలు వింటే మోసపోతం, గోసపడ్తం.. చెవులతో విన్నది నమ్మకుండా.. కండ్లతో చూసి ఓటేయాలని మంత్రి హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అందోల్ నియోజకర్గంలోని పోతులబోగుడ చౌరస్తాలోని పత్తి మిల్లు ప్రాంగణంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నిర్వహించిన అలయ్‌బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఇంటి బిడ్డలా ఉంటాడన్నారు. ఆ మంచితనమే నేటి ఈ అశేష జనవాహినికి నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. పాలపిట్ట లాంటి మంచి మనసున్న సీఎం కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెట్టారన్నారు. కాంగ్రెస్ పాలనకు ప్రత్యక్ష సాక్ష్యం పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితులే నిదర్శమన్నారు. రైతుల కష్టాలు 60 ఏండ్ల పాలనలో ఏనాడూ గుర్తుకు రాలేదు. ఎన్నికలు రాగనే అబద్ధపు వాగ్దానాలతో రైతులను మోసగించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే సీఎం కేసీఆర్‌కు రైతుల అండ ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు బూటకపు మ్యానిఫెస్టోలతో రైతులను బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తపనపడే వ్యక్తి అని, ఈ ఐదేండ్లలో గ్రామాలను చాలా అభివృద్ధి చేశాడని, మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

– అందోల్, అక్టోబర్ 27:



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- వందశాతం పోలింగ్ నమోదుకు కృషిచేయాలి
- ఓటరు నమోదుకు 31 చివరి తేదీ
- నవంబర్ 5 నుంచి 25 వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులు అందజేస్తాం
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని
- శివ్వంపేట జడ్పీ పాఠశాలలో ఓటరు నమోదుపై అవగాహన

నిపుణ IV

## గ్రామాల్లో బీజేపీకి
# నిరసన సెగ



ఏం పనులు చేశారని బీజేపీ నాయకుడిని నిలదీస్తున్న వృద్ధుడు

నిపుణ IV

**బీజేపీ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి** గ్రామాల్లో నిరసన సెగలు తగులుతున్నాయి. గెలిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తా.. ఇండ్లు లేని వారికి ఇల్లు కట్టిస్తా, రైతులకు రెండు కాడెడ్లు ఇప్పిస్తా.. ఇలా ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసిన బీజేపీ నాయకులను గ్రామాల్లో ప్రజలు నిలదీస్తున్నారు. ఇటీవల చేగుంట మండలంలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ నాయకులతో ప్రజలు గొడవకు దిగారు. గెలిచిన తర్వాత మళ్లా ఇటంక రాకపోతివి.. ఓటేసిననాడే వచ్చిండంటే ఇప్పుడే వచ్చిండు.. అంటూ ప్రజలు అనడంతో అక్కడి నుంచి జారుకున్నారు.

– చేగుంట, అక్టోబర్ 27